# ప్రజా సేవ

రచన:
వి. వి. పట్నాయక్

ఆది ట్రైనులో నా తొలి ప్రయాణం. రాయపూర్ వెళ్ళవలసిన ట్రైన్ స్టేషన్‌కు వచ్చింది. ట్రైనులో దిగే పాసంజర్స్ ఎక్కే పాసంజర్స్‌తో చాల రద్దీగా వుంది స్టేషన్. నేను నా ఫ్రండు శీను ఇద్దరం పార్వతీపురం వెళ్ళడానికి టికెట్లు తీసుకున్నాం. ట్రైన్ కూతతో మేమిద్దరం జనాన్ని త్రోసుకుంటూ ట్రైన్ ఎక్కాం. కదిలింది మెల్లగా. మన రైల్వేవాళ్ళు మెల్లగా వెళ్ళే ట్రైనును పాసంజరు అని పేరు పెట్టారు. ఇద్దరూ కబుర్లలో పడ్డాం.

మెల్లగా విజయనగరం స్టేషన్ దాటాం. సమయం సరిగ్గా ఆరైంది. శీతాకాలం కాబట్టి చలివేస్తుంది. చీకటి పూర్తిగా వ్యాపించింది. అందులో అవి అమావాస్య రాత్రులు మరి ఇంకా వర్ణించక్కరలేదు.

ట్రైను గరుడబల్లి స్టేషన్ కూడా దాటింది. మా కబుర్లు ఆపి చలివేయడంతో కర్టైన్స (అద్దాలు) దించేసాం. గరుడబల్లి దాటి మెల్లగా వెళ్తున్న ట్రైను ఒక్కసారిగా ఆగిపోయింది. అప్పటికి సరిగ్గా 7.30 నిముషాలైంది. ట్రైను కదలకపోవడంతో మా మాటలకు అంతరాయం వచ్చింది. ఏమిటా అని క్రిందకు చూస్తే అందరు పాసంజర్స్ దిగిపోతున్నారు. మేము కూడ దిగి వాళ్ళ దగ్గరకు వెళ్లాం. వాళ్ళను ట్రైను ఎందుకు ఆగింది అని అడిగాను నేను. ''ఇంజన్‌లో ఇరుసు ఇరిగి ఏక్సిడెంటు అయ్యేస్థితికి వచ్చి ఆగిపోయింది. మన పాసంజర్స్‌ల అదృష్టం ఇదే ఏ మాత్రం స్పీడుగా వెళ్ళిన ఇంజన్ ఫేలయి పట్టాలను తప్పును మన శవాలు తేలును'' అన్నాడు.

మాకు ఆ దైవమే కాపాడాడు అని దైవానికి మనసులో కృతజ్ఞతలు చెప్పుకున్నాం. అక్కడ దగ్గరలో వున్న టెలిఫోన్ స్తంభానికి ఫోన్ ఏటేచ్ చేసి మాట్లాడుతున్నాడు టి. సి. ''ఎవరండి మాట్లాడేది?'' టి. సి. ప్రశ్న,



***

గోపీకృష్ణ మూవీస్ వారి
**"బొబ్బిలి బ్రహ్మన్న"**
ప్రారంభోత్సవంలో

***

"నేను గజపతి నగరం స్టేషన్ మాస్టారును" అని అవతల జవాబు. అర్జంటుగా ఇక్కడకు ఒక ఇంజను పంపించాలి.

ఇక్కడ మా పాసంజరు 785 ఇంజన్ ఫేలయి చాలసేపు అయ్యింది. పాసంజర్సు అంతా అడవి మధ్యన వుండిపోయారు. మీరు వేగంగా ఇంజన్ పంపించాలి అన్నాడు టి. సి.

ఇక్కడ ఇంజన్లు సిద్ధంగాలేవు వైజాగ్ ఫోను చేస్తాను మీరు గాబరా పడకండి అని చెప్పి వైజాగ్ స్టేషన్‌కు ఫోన్ చేసాడు గజపతి నగరం స్టేషన్ మాస్టారు.

చుట్టూ చెట్లు గుడ్లగూబ అరుపులు చల్లని గాలి. ఇవి అక్కడవుండే ప సంజర్సకి భయాన్ని కల్గిస్తున్నాయి. పాసంజర్సు భయం భయంతో వున్నారు. మంచినీరు కూడ ట్రైనులో లేవు.

ఇంతలో ఒక వ్యక్తి గజపతినగరం నుండి ఓ పార్టీతో నీరు టీ చేసే కుళాయి తెచ్చాడు. కప్పు 75 పైసలు టీ బాబు టీ అని విపరీతంగా కేకలు వేయసాగేడు.

దాహంతో వున్నవారు ఆకలితో వున్నవారు అందరూ టీ త్రాగారు. ఆ వ్యక్తి జోబులు డబ్బులతో నిండిపోయాయి. మా యిద్దరి దగ్గర రూపాయివుంది.

టీ కప్పు ఎంత? అని అడిగాం.

కప్పు 75 పైసలు అని చెప్పాడు ఆ వ్యక్తి.

అర్థరూపాయికి తగ్గించి ఇవ్వవా? అని అడిగాం.

లేదు లేదు. నేను ఇప్పుడు వచ్చి ప్రజాసేవ చేస్తున్నాను. నీరు దొరకని ప్రదేశంలో టీ తెచ్చి 75 పైసలకు అమ్ముతున్నాను. మీలో

"కథాంజలి" లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏ మాత్రము బాధ్యులు కాదు. —సంపాదకుడు.

ఎంతమంది నీరు లేక చచ్చిపోదురో ఎంతమంది ఆకలితో చచ్చిపోదురో మీరు గమనించారా! మీకు సేవచేస్తుంటే ఇంకా తగ్గించమని అడుగుతారు కోపంగా అన్నాడు టీ అమ్మే మనిషి.

డబ్బులు పుచ్చుకొని ప్రజాసేవ అనేసరికి మాకు కోపం వచ్చింది. గట్టిగా నిలదీసి అడగాలనుకున్నాం. మరి మా నోటినుండి మాట రాలేదు. కారణం నోరు ఎండిపోయింది. దాహం ఎక్కువై ప్రాణాలు పోయేస్థితికి వచ్చాం. 75 పైసలిచ్చి కప్పుటీ ఇద్దరం తీసుకున్నాం. తర్వాత మా నోటినుండి వచ్చే మాటలు ఇవి. "నీది నిజమైన ప్రజాసేవ. దాహంతో చచ్చిపోవలసిన మేము నీ టీ నీళ్లతో బ్రతికాం. నువ్వు దేవుడివి కూడ."

(ఇది నా 18 ఏళ్ళ వయసులో జరిగిన సంఘటన. ఈ కథకు కొంతవరకు ప్రాణంపోసి కథా రూపమున తీసుకువచ్చాను. —రచయిత)

ఎల్లప్పుడూ......
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స * ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.
TRADE MARK
ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు :—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం - 4.

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali St., Madras.600079,
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras 600 001.